# పరిమిత కుటుంబము

రచన :
శ్రీ నందివాడ కామేశ్వరరావు

"సుబ్బారాయుడు పెళ్ళి చూచివద్దము రండి.
సీతమ్మ పెళ్ళి చిలకలు చుడదాము రండి."

"యేమిటి అండోయి సుబ్బలక్ష్మిగారు కులాసా." అన్నం వారుస్తు అడిగింది వరలక్ష్మి.

అబ్బె! కులాసాకి యేముంది. పిల్లలతోటి కిలకిల్లాడుతువున్న మీ యిల్లు చూస్తూవుంటే సంధ్య చీకట్లో పిట్టల రావిచెట్టు జ్ఞాపకం వచ్చింది వరలక్ష్మిగారు.

ఆ పెళ్ళి అయి పద్నాలుగేళ్ళు అయినా అరుగురు పిల్లలతోటి నాకు యిక్కట్లు, పిల్లలులేక మీకు ముచ్చట్లును. కరెంటువాళ్ళ ధర్మమా అంటు సంధ్యా సమయంలో గంటన్నర గందరగోళమే.

గందరగోళమని మెల్లగా అంటారు. ఆరుగంటలప్పుడు గంట స్తంభం దగ్గర చూస్తే హిప్పీగాళ్ళ ఈల పాటలు బన్నుముళ్ళ వయ్యారాలు. అబ్బ మనకి నచ్చదు వరలక్ష్మి గారు—

"పోనిద్దురు యింకా మనకి సరదాలేమిటి?"

"అయ్యో! అలాగ అనకండి, అందరూ మనలాగ ముడికట్టుకు కూర్చుంటారా! ఈ మధ్య డెబ్బయ్యోపడి వాళ్ళు వివాహాలు చేసుకుంటున్నారట. పేపర్లో వేసేరు కదా!"

సుబ్బలక్ష్మిగారు మూలుగులు మునపట్లాగ, ముద్దులు యెప్పటిలాగనని యెవరు యే సరదాలు మానేసేరు. కబుర్లే వుండిపోయినాయి గాని అన్నది వరలక్ష్మి అన్నం గిన్నెమీద పెడుతూ.

వరలక్ష్మిగారు ఆరుగురు పిల్లలతో మీరు మానేసారా! పిల్లలులేక నేను మానేస్తానా అంటూ మెల్లగా కూర్చుంది అంతవరకు నిలబడ్డ సుబ్బలక్ష్మి.

అయ్యో, క్రింద కూర్చోకండి సుబ్బలక్కగారు. ఆ రుబ్బురాయిమీద కూర్చోండి.

లేదండీ! మళ్ళీ వస్తాను. లైట్లువచ్చే టైము అయింది. మీ అన్నయ్యగారు కూడ వస్తారు. మీ పంతులుగారు కూడ వచ్చే వేళ అయింది కదా!

"ఆ! ఆ! లైట్లు, అయినా ఒక్కమారే వస్తారు."

అన్నట్లు సుబ్బులు, ఈ మధ్య మీరు పిల్లలకోసం కోవెళ్ళు గోపురాలు యెక్కినట్లు వుంది?

వరలక్ష్మిగారు, ఒక కోవెల యేమిటి? కనిపించిన చెట్లకల్లా చుట్టూ తిరిగేననుకోండి. కాళ్ళు పీకేయిగాని ఫలితం కనబడలేదు! వాడెవడో తావేజు కడతానంటే ఆ పల్లెకూడ వెళ్ళేను.

బాగుందిగాని సుబ్బులు నేను ఒక మాట చెప్తాను విను. దండాలకి, తావేజులకి పిల్లలు పుట్టేస్తే ఈ ప్రయత్నాలన్నీ యెందుకు? అంతా ఆ భగవంతుని దయ, భగవంతుని వరప్రసాదం లేనిదే ఏ జీవి వుద్భవించలేదు. నేను ముగ్గురుతో మరి ఒద్దంటే మరో ముగ్గురు అవతరించేరు. కుంతీదేవికి పాండురాజువల్ల సంతానం కలుగకపోతే అయిదుగురు దేవతలని ప్రార్థించి వారివల్ల సంతాన ప్రాప్తి పొందింది. ఆవిడ మహాపతివ్రత గనుక అదృశ్య రూపంలోవున్న పంచభూతాలు ఆమెకు వశమై కోరిక నెరవేర్చేయి. మనంగాని ప్రార్థిస్తే హిప్పీగాళ్ళు, హలక్కగాళ్ళు ప్రత్యక్షం అయిపోతారు. దేనికైనా పూర్వజన్మ సుకృతం వుండాలి. లేకపోతే "పూర్వజన్మ పాపం కృతం వ్యాధి రూపేణ పీడితాః" అని అనుభవించక తప్పదు.

వరాలక్కా! యిదే బాగుంది లెద్దురు. యెందుకా పిల్లతో కీచులాట, మీరు పడుతున్నారు చూస్తున్నాం కదా! అవునమ్మా సుబ్బులక్కా! మావారు అలాగే అంటారు. చూడవె వరం, పొరుగింటి సుబ్బులుగారు యెంత పొడిగా వుందో మన పెరట్లో మామిడిచెట్టులాగ. మా పెరట్లో మామిడి చెట్టు పుయ్యదు కాయదు. చల్లటి గాలి మాత్రం వీస్తుంది.

"ఇన్ని కబుర్లు చెప్తున్న వరలక్ష్మిగారు, మీరు ఆపరేషను యెందుకు చేయించుకోలేదు?"

"నిజమే! మీరు అన్న మాటగాని మా వారికి ఆపరేషను అంటే భయం. నాకు నీరసం ఆ ద్వంద్వంతో పడ్డాం."

"అయితే మరెలాగ?"

"అలాగే."

TRADE MARK
PANJU TEX

మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

"అంతే!"

"ఆ!"

"బాగుంది."

"వరం తలుపు తియ్యి."

"అదిగో మీ వారు వచ్చినట్లుంది మళ్ళీ వస్తా వరా అక్కా."

"ఉండమ్మా బొట్టు పెడతాను."

సుబ్బులమ్మని సాగనంపిన వరలక్ష్మి మెల్లగా వీధి తలుపు తేసింది. తలుపురెక్క తోసి లోనికి అడుగు పెడుతూ, వరం పిల్లలంతా అన్నాలుతిని పడుకున్నారా? చదువుకుంటున్నారా? అని అడిగేడు భర్త సుబ్రమణ్యం.

ఇప్పుడే పిల్లలు అన్నాలు తిని ఒకమాటు చదువుకుని పడుకున్నారు అంది భర్త జేబులోని కళ్ళ అద్దాలు టేబిలుమీద పెడుతూ వరలక్ష్మి.

అయితే నాకుకూడ అన్నం పెట్టేస్తావా అప్పుడే ఎనిమిది దాటినట్లుంది.

కాళ్ళు కడుక్కుని రండి. మీరు నేను తినేదాము అంది వరలక్ష్మి భర్తకు చెంబుతో నీళ్ళు అందిస్తూ.

"వడ్డించేను రండి!"

"ఆ! వస్తున్నా."

కందిపప్పు పచ్చడి అన్నం కలుపుకున్న సుబ్రమణ్యం ఒక్కసారి వరలక్ష్మి వైపు చూచి, వరం! నీ ముఖంలో చాలా నీరసంగా వుంది. మామూలుగా నీరసమేనా లేక ఒంట్లో మరేమన్నానా—

"మరేంలేదు. మీకు ఆ స్తమానం అదేపని. మజ్జిగ కలుపుకోండి అంది వరలక్ష్మి చిరునవ్వుతో.

"దిసీస్ ది ఇంపార్టెంటు ఎనౌన్సుమెంట్!"

"ఏమండీ! అవతల యేదో మైకులో చెప్తున్నట్లుంది!

"పద విందాం."

"పురజనులకు ఒక విజ్ఞప్తి:—"

"ఈ గ్రామములో గవర్నమెంటువారి ఆసుపత్రిలో రేపటినుండి ఒక వారం రోజులపాటు కుటుంబనియంత్రణ శిబిరము యేర్పాటు చేయుదురు. ఈ శిబిరములో మంచి శిక్షణ పొందిన డాక్టర్లు వివాహితులైన స్త్రీ పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయుదురు యిద్దరు లేక ముగ్గురు పిల్లలు కలిగిన ప్రతివాళ్ళు యీ శిబిరములో సురక్షితముగా ఆపరేషను చేయించుకొనవచ్చును. ఎటువంటి ప్రమాదమును లేదు. మా యేజంట్లు స్వయముగా మీ ఇళ్ళకు వచ్చి మా వ్యానులో మిమ్మల్ని తీసుకుని వచ్చి, ఆపరేషన్‌లు అయిన తరువాత తిరిగి మిమ్మల్ని మీ యిళ్ళకు పంపుదురు. అంతేగాక ఆపరేషను కాలములో భోజనము, మందులు ఆసుపత్రివారే భరించెదరు. అధిక సంతానముతో బాధపడుతున్నవారు యీ సదవకాశమును వదులుకొనకండి. జైహింద్—

ఏమండీ విన్నారా! ఇప్పటికే మనకి ఆరుగురు పిల్లలు వున్నారు. వాళ్ళ జబ్బులతో చాలీచాలని జీతంతో, ఈ అప్పుల బాధతో యెంతకాలం మనం ఓపిక పట్టగలం. మీకు భయమైతే నేనే రేపువెళ్ళి ఆపరేషను చేయించుకుని వస్తాను ఏమంటారు?

బాగుందే వరం! ప్రభుత్వంవారు యిన్ని సదుపాయాలు చేస్తూ వున్న మనలాంటి వాళ్ళం వెనుకబడి వున్నాం అంటే సిగ్గుచేటు, పట్నాల్లోవున్న మనలాంటి వాళ్ళమే పశువుల్లాగ ప్రవర్తిస్తే పల్లెటూళ్ళల్లో వున్న వాళ్ళు కుచేలుడులాగ బాధలుపడుతున్నారంటే ఆశ్చర్యం యేముంది? తప్పకుండా అలాగే చేదాం పద.

"సమయం తొమ్మిది గంటలు కావస్తూంది. యిక కొద్ది క్షణాల్లో ఆంగ్లంలో వార్తలు వింటారు"—

"అప్పుడే తొమ్మిది అయింది వరం"—

"మరేమిటి అనుకున్నారు."

"ది న్యూస్ రెడ్ బై శ్యామలాసింగ్!"

"వరం ఆ రేడియో ఆర్పు. పడుకుందాం."

"పదండి."

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 40, Badrian Street, Madras-600001.